రిలే దీక్షలో విద్యార్థి జేఏసీ నాయకులు

నవతెలంగాణ-బోధన్



బోధన్‌ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న దీక్షలలో ఆదివారం విద్యార్థి జేఏసీ నాయకులు కూర్చున్నారు. ఈ దీక్షలు ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. బోధన్‌ను ప్రభుత్వం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసే వరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ దీక్షలలో విద్యార్థి జేఏసీ నాయకులు శివకుమార్, జునైద్ అహ్మద్, సచిన్ పటేల్, రాంచందర్, ఎత్తోండ రాజేందర్, న్యాయవాదులు అఫ్సర్ పాషా, పాల్దే శంకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి 1

సోమవారం 02 జనవరి 2023

బిర్మల్ తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని బిర్మల్ తండాలో ఎమ్మెల్యే నిధులు రూ.5లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను తండా సర్పంచ్ గోతి దర్బార్, ఉపసర్పంచ్ సీతారాం నాయక్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో తండా వాసులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకలు

- పాల్గొన్న మండల ప్రజాప్రతినిధులు



నూతన సంవత్సర వేడుకల్లో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-గాంధారి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గాంధారి మండల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వసతి గృహలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు శంకర్ నాయక్, ఎంపీపీ రాధ బలరాం, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సత్యంరావు, ఏఎంసీ మాజీ చైర్మెన్ సత్యం, పీఏసీఎస్ డైరెక్టర్ తాడ్వాయి సంతోష్, ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహ వార్డెన్లు నవీన్, కిషన్, ప్రతిజ్ఞ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-తాడ్వాయి



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. ఎస్ఐ ఆంజనేయులు వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన దొంతల భూమయ్య ఆదివారం ఉదయం (45) అనే వ్యక్తి తన పొలంలో పనిచేసుకోవడానికి సైకిల్‌పై తాడ్వాయి నుంచి చిట్యాల రోడ్డులో వెళ్తున్న సమయంలో చిన్నదేమి శివారులో చిట్యాల గ్రామానికి చెందిన వడ్ల బ్రహ్మం బైక్‌పై వస్తూ భూమయ్యను ఢీకొనడంతో భూమయ్య తలకు, ముక్కుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మరో ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో పరిస్థితి విషమించి మృతిచెందాడు. కాగా మృతుడికి భార్య సులోచన, తల్లి బీరవ్వ, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు. తల్లి భీరవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మద్నూర్ నుంచి షిరిడీకి పాదయాత్ర

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో గల షిరిడీ సాయిబాబా ఆలయం నుంచి మహారాష్ట్రలోని షిరిడీ సాయిబాబా ఆలయానికి మద్నూర్ గ్రామానికి చెందిన యువకులు ఆదివారం పాదయాత్ర ద్వారా బయలుదేరారు. పాదయాత్ర చేపట్టిన యువకులకు షిరిడీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. పాదయాత్ర ద్వారా వెళ్లి యువకులు క్షేమంగా తిరిగి రావాలని కోరారు.

ఎడపల్లి రైల్వే స్టేషన్‌ను పునఃప్రారంభించాలి

- అఖిల భారత ప్రగతిశీల రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దీక్ష



దీక్షలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-బోధన్

ఎడపల్లి మండలంలోని రైల్వే స్టేషన్‌ను పున్ణప్రారంభించాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఎడపల్లిలో ఆదివారం రిలే దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతుకూలీ సంఘం నాయకులు మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్‌ను పున్ణప్రారంభించాలని, రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు పలు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత 2019లో రైల్వే మర్పిడి చేస్తామని చెప్పి ఆ తర్వాత రైలు నిలుపుతామని అధికారులు ప్రకటించారని, కానీ తరువాత రైల్వేస్టేషన్ ఎత్తి వేస్తున్నారని అధికారులు ప్రకటించారని అన్నారు. రైల్వేస్టేషన్ దశాబ్ద కాలం నుంచి ఉందని, రైలు కోసం మండల ప్రజలు జిల్లా కేంద్రానికి పోవలసి వస్తుందని పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రజల సౌకర్యార్థం రైల్వేస్టేషన్‌ను పున్ణప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలలో జిల్లా నాయకులు గుమ్మల గంగాధర్, షేక్ నసీర్, రవి, పోశెట్టి, సుదర్శన్, గంగాధర్, తరుణ్, సాయిలు పాల్గొన్నారు.

పాఠశాల, కళాశాల అభివృద్ధికి దాతల మేలు మర్చిపోలేము

- బీటీఎస్ ఆర్‌జేసీ పాఠశాల కళాశాల పిన్సిపాల్ సుహాసినీరెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండల పరిధిలో గల తెలంగాణ గురుకుల బాలికల, పాఠశాల కళాశాలను బడిని గుడిలా చూస్తున్నామని.. పాఠశాల, కళాశాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో ఉందని కళాశాల ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి స్పష్టం చేశారు. పాఠశాల, కళాశాలలో జరిగే కార్యక్రమాలకు ఖచ్చితమైన సమాచారం ఇస్తున్నామని ఆమె అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఒకరిద్దరూ విలేకరులు ఆదివారం ప్రిన్సిపాల్‌తో వాగ్వివాదానికి దిగడంతో ఆమె విలేకరులతో మాట్లాడారు. దాతల సహకారంతో పాఠశాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇందులో తాము ఎలాంటి కమీషన్లకు పాల్పడటం లేదని స్పష్టం చేశారు. బాలికలకు డబ్బులు తీసుకురావాలని ఎప్పుడూ తాము ఇబ్బంది పెట్టలేదని, కొందరు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల కృషి చాలా ఉందన్నారు. పాఠశాల కళాశాల అభివృద్ధి కొరకు పాఠశాలలో కళాశాలలోనీ అధ్యాపక బృందం ఐక్యతతో పరిష్కరించుకుంటున్నట్టు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ఒకరిద్దరూ పాత్రికేయులు నిధులు దుర్వినియోగం చేస్తున్నారంటూ పిల్లలకు డబ్బులు తీసుకురమ్మని వేధిస్తున్నారంటూ అనడంలో అర్థం లేదన్నారు. పాఠశాలలో జరిగే అభివృద్ధి పనులపై ముందస్తుగానే సంబంధిత ఉన్నతాధికారులకు తాము సమాచారాన్ని అందిస్తున్నట్టు ఆమె తెలిపారు.

కొత్త సంవత్సరంలో మరింత ప్రగతి సాధిద్దాం

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- స్పీకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి
- మంత్రి వేములను కలిసిన పలువురు



స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతిని సంతరించుకుని మరింత అభివృద్ధి సాధించాలని రాష్ట్ర రోడ్లు-భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి వేముల ఆదివారం రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని ఆయన నివాసంలో అధికారులు, అనధికార ప్రముఖులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల బాధ్యులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తదితరులు కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు. శాసన మండలి సభ్యులు వి.గంగాధర్‌గౌడ్, కామారెడ్డి కలెక్టర్ జితేష్ వి.పాటిల్, అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, నిజామాబాద్ అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్, తెలంగాణ విశ్వవిద్యాలయం ఉపకులపతి రవీందర్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ రాజేశ్వర్ తదితరులు మంత్రి వేములను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి మంత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, అనుకున్న పనులన్నీ నెరవేరాలని, ప్రతి పనిలోనూ విజయం వరించాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. నూతన సంవత్సరంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మరింత పెద్ద ఎత్తున సంక్షేమాభివృద్ధి పథకాలను అమలు చేయనున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక పాలనలో అనేక రంగాల్లో తెలంగాణ ముందంజలో నిలుస్తూ యావత్ దేశానికే ఆదర్శంగా మారిందన్నారు. తెలంగాణను మరింత సుసంపన్నం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి బాసటగా నిలువాలని, రాష్ట్ర అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

సమస్యలను వెలికితీయడంలో

నవతెలంగాణ ముందుంది..

- సీపీ కె.ఆర్.నాగరాజు
- నవతెలంగాణ నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీ నాగరాజు



సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నవతెలంగాణ బృందం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజా సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ దినపత్రిక ముందుందని పోలీసు కమిషనర్ కె.ఆర్.నాగరాజు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో 'నవతెలంగాణ' నూతన క్యాలెండర్‌ను సీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవతెలంగాణ సమస్యలను వెలికితీసి జిల్లా ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ బృందానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మేనేజర్ సురేష్, డెస్క్ ఇంచార్జ్ మధు, సబ్‌ఎడిటర్ క్రిష్ణ, డివిజన్ ఇంచార్జ్‌లు నవీన్, గోపి, సర్క్యులేషన్ ఇంచార్జ్ గంగాధర్, రిపోర్టర్లు రాజు, ప్రవీణ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో విద్యార్థులకు

అన్ని రకాల సౌకర్యాలు

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కటింగ్
- విద్యార్థులకు పంపిణీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/తాడ్వాయి/సదాశివనగర్

వసతిగృహాల్లో విద్యార్థులకు అన్నీ రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్, బాలికల వసతి గృహాలకు స్వయంగా వెళ్లి విద్యార్థిని, విద్యార్థులతో స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సర్కార్ వసతి గృహాలలో ఉండి చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా కష్టపడి చదివి, తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు, స్వంత ఊరికి మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో అయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా వసతి గృహాల ప్రిన్సిపాల్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ పాల్గొని మాట్లాడారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కేజీబీవీ విద్యాలయాలు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలు, మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలు, ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలు, కళాశాలలు, మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాలకు స్వయంగా వెళ్లి విద్యార్థిని, విద్యార్థులతో స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలలో పర్యటిస్తూ విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని వారిచే కేక్‌లను కట్ చేయించి, కేక్‌ను స్వయంగా విద్యార్థులకు పంపిణీ చేశారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా వసతి గృహాల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని కుప్రియాల్ స్టేజీ వద్ద గల జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నూతన సంవత్సరం ఉత్సవాలలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొన్నారు. కాగా విద్యార్థులు ఎమ్మెల్యేను బ్యాండ్ మేళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థినులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గైని అనుసూయ, టీఆర్‌యస్ మండలాధ్యక్షుడు బొలిపల్లి మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ కమిలి నర్సింలు, కోఆప్షన్ మెంబర్ మొహినోద్దిన్, గడీల భాస్కర్, ఏలేటి భూంరెడ్డి, సదాశివరెడ్డి, కమలాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి : ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న విద్యార్థులు



సదాశివనగర్ : ఎమ్మెల్యేకు బ్యాండ్‌తో స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

చెట్టు కొమ్మ తొలగించడంలో నిర్లక్ష్యమే



భారీ మర్రి వృక్షం నుంచి విరిగిపడిన కొమ్మలు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల భారీ వృక్షం మర్రి చెట్టుకు ఉన్న కొమ్మలు బరువు ఎక్కువై గాలికి విరిగిపడ్డాయి. గత రెండు నెలల నుంచి ఈ కొమ్మలు పడి ఉన్నా కనీసం తొలగించేవారు లేదు. గ్రామ పంచాయతీ సిబ్బందికి సమాచారం ఇచ్చినప్పటికీ తొలగించలేదు. ఇది ఇలా ఉండగా ఆదివారం కూడా మరో కొమ్మ విరిగిపడింది. ఆ సమయంలో చెట్టు కింద ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ప్రతిరోజు ఈ మర్రి వృక్షం కిందనే వృద్ధులు సేద తీరుతుంటారు. పడిపోయే కొమ్మల వలన స్థానికులకు ఇబ్బందులు కలగకముందే పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వీడి మర్రి వృక్షం కొమ్మలను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మేదరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

నవతెలంగాణ-కామారెడ్డి



ఎన్నికైన పత్రం అందజేస్తున్న నాయకులు

మేదరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మేదరి సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మేదరి సంఘం కామారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శనం దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మేదరులను ఆదుకోవాలని కోరారు. అలాగే జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. తమకు బీసీ కార్పొరేషన్ నుంచి సబ్సిడీ రుణాలు ఇప్పించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, వెదురుతో చేసిన వస్తువులను పనిముట్లను అమ్మేందుకు మార్కెట్ సముదాయం ఏర్పాటు చేయాలని కోరారు.

కామారెడ్డి ఉద్యోగ సంఘం, యువజన సంఘం ఎన్నిక..

కామారెడ్డి ఉద్యోగ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుడుమల గంగాధర్‌ను, అలాగే యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నోముల లింగంను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారితో పాటు పలువురిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి జె.సుదర్శన్, నిజామాబాద్ జిల్లా సెక్రెటరీ సూరినీడ పోశాద్రి, కోశాధికారి జోరిగే బాలయ్య ప్రచార కార్యదర్శి దర్శనం గంగాధర్, నగర అధ్యక్షులు ఎగొండ స్వామి, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు అర్నె కిషన్, కార్యదర్శి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దర్శనంలో ఎమ్మెల్యే



దర్శనానికి వెళ్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జుక్కల్/మద్నూర్

శబరిమాల అయ్యప్ప స్వామి దర్శనం కోసం ఎమ్మెలే హన్మంత్ షిండేతో పాటు మార్కెట్ కమిటీ చైర్మెన్ సాయాగౌడ్, ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, మద్నూర్ వాసులు సురేష్‌గౌడ్, పాకల విజయ్, బిచ్కుంద బీఆర్ఎస్ నాయకుడు నాల్చర్ రాజు యాత్రలో భాగంగా మొదటగా ఎరిమేలి చేరుకోని వారు స్వామిని దర్శించుకుని అయ్యప్ప సన్నిదానంలోని ములవిరాట్టు విగ్రహ దర్శనం కోసం వెళ్లారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీ చైర్మన్ శ్రీ రాజు, మద్నూర్ ఏఎంసీ చైర్మన్ సాయగౌడ్, ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, నాయకులు పాకల్వార్ విజయ్, సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీఎస్‌యూటీఎఫ్ నాయకులు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, కలెక్టర్ ఆదేశాల మేరకు పిల్లల కోసం నోటు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.సత్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒ.రమేష్ నాయకులు సాయన్న, రాజారాం, గంగాధర్, స్వర్ణలత, ఆనంద్, బాబులు, సాయిలు, సుధాకర్ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ తరఫున జిల్లా అధికారులకు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆదివారం తెలియజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షులు సతీష్ షాహ్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల సభ్యులు శ్రీనివాసరావు, దర్శన్ సింగ్ సోఖీ, గోపాల్ సోని, ఇందూరి శ్రీనివాస్, గోవింద్ ఝవర్, విజయ రావ్, బాబు రావుతో కలిసి జిల్లా పాలనాధికారి నారాయణ రెడ్డికి, కమిషనర్ ఆఫ్ పోలీసు నాగరాజుకు, జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్‌రావును కలిసి శాలువాతో సత్కరించారు. డ్రై ఫ్రూట్స్ బొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రోటరీ సేవలను కొనసాగిస్తామని తెలిపారు.

చివరి ఆయకట్టుకు అందని అలీసాగర్ నీరు

- సాగునీరు అందక రైతులకు తప్పని అవస్థలు
- చివరకు కాలువకు గండి కొడుతున్న వైనం
- రైతుల మధ్య ఘర్షణలు, ఫిర్యాదులు
- 'మామూలు'గా తీసుకుంటున్న ఇరిగేషన్ అధికారులు
- 150 ఎకరాల సాగుకు ఇబ్బందులు
- ఎమ్మెల్యే దృష్టి సారించాలని కోరుతున్న రైతులు

నవతెలంగాణ-నవీపేట్

అలీ సాగర్ లిఫ్టు ద్వారా సాగునీరు విడుదలచేసి పది రోజులకు పైగా కావస్తున్నా మద్దేపల్లి, నాగేపూర్, అబ్బాపూర్ (బి) గ్రామాల చివరి ఆయకట్టుకు సాగునీరు అందక రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. సాగునీటి కోసం రాత్రింబవళ్లు కాలువ చుట్టూ తిరుగుతున్న పొలాలు పూర్తిగా తడవకపోవడంతో నాట్లు ఆలస్యమై నారు ముదిరిపోతుంది. కాలువలలో పొదలు, గడ్డి, చెత్తాచెదరం పేరుకపోవడంతో సాగునీటి ప్రవాహం జరగక చివరి ఆయకట్టుకు నీరు చేరడం లేదు. దీంతో తమ సమస్యను ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాకపోవడంతో రైతులు తమ సొంత డబ్బులతో జేసీబీతో కాలువలను శుభ్రం చేసుకుంటున్నారు. గోదావరిలో నీరుండడంతో అలీసాగర్ లిఫ్టుద్వారా ప్రభుత్వం సమృద్ధిగా నీటిని విడుదల చేస్తున్నా కాలువలు సరిగా లేకపోవడంతో నీరందడంలేదు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందకపోవడం, విద్యుత్ సమస్యలు సైతం తలెత్తడంతో సాగునీటి కోసం రైతులు పరస్పరం ఘర్షణలకు దిగుతున్నారు. గతంలో రైతులు ఘర్షణలకు దిగి పోలీస్ స్టేషన్ లో సైతం ఫిర్యాదులు నమోదయ్యాయి.



చివరకు చుక్కనీరురాని కాలువ

కాలువకు గండి..

చివరికి సాగునీరు అందకపోవడంతో మట్టయ్య ఫారం చెందిన రైతు సంతోష్ నిబంధనలకు విరుద్ధంగా రాత్రికి రాత్రే కాలువకు గండి కొట్టి పైపు అమర్చడంతో మిగతా రైతులకు సాగునీరు అందక ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ, డీఈలకు సమాచారం ఇవ్వగా పరిశీలించి మామూలుగా తీసుకున్నారు. కాల్వపై ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే రైతుల సమస్యలు పరిష్కారం కాక రైతుల మధ్య ఘర్షణలకు కారణమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతం నుండి ఇదే తంతు..

గత ఏడాది ఎండాకాలంలోనూ చివరకు నీరు రాకపోవడంతో పంట పొలాలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. పిత్‌మల్ పైపు నుండి తమకు సరిపడా నీరు రాకపోవడంతో మద్దేపల్లి, నాగేపూర్, అబ్బాపూర్(బి) శివారులో గల 150 ఎకరాలకు సాగునీరు అందక అష్ట కష్టాలు పడుతున్నామని 30 మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గండికొట్టిన కాలువను చూపుతున్న రైతు

నాట్లు ఆలస్యం కావడం దిగుబడులు తగ్గిపోవడం పెట్టుబడులు పెరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే ఈ విషయమై ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

వెంటనే గండి తొలగించాలి

కోల పరశురాం-గిరిజన రైతు



యాసంగి పంటకు అలీ సాగర్ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం . సరిపడా సాగునీరు అందకపోవడంతో నార్లు ముదిరి పోతున్నాయి. కాలువకు గండి చేయడంతో నీళ్లు పూర్తిగా రావడం లేదు. ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. కాబట్టి ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కరించి రైతులను కాపాడుకోవాలి.

39 వేలు కాలువ పూడికతీతకు ఖర్చు చేశాం..

ఆలపాటి శ్రీనివాస్, కౌలు రైతు



చివరి ఆయకట్టుకు సాగునీరు అందకపోవడంతో రైతులందరం కలిసి జెసిబితో 39 వేల ఖర్చుతో 10 నెంబర్ నుండి 11 నెంబర్ కాల్వ వరకు పూడికతీత చేసిన సాగునీరు అందడం లేదు. ఎనిమిది ఎకరాలు కౌలు చేస్తున్న ప్రతిసారి తీవ్రంగా నష్టపోతున్నాను. కాబట్టి అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలి.

దుబాయ్‌లో యానంపల్లి వాసి మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మండలంలోని యానంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో గుండెపోటుకు గురై మృతిచెందాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం.. గుండ్ల భూమయ్య ఆర్థిక పరిస్థితులు బాగా లేక కొన్ని నెలల క్రితమే దుబాయ్ వెళ్లాడు. గుండ్ల భూమయ్య డ్యూటీ నుండి రూమ్‌కి వచ్చిన తర్వాత రాత్రి నిద్రిస్తున్న సమయంలో హార్ట్ ఎటాక్ రావడంతో మృతిచెందాడు. మృతదేహాన్ని అక్కడి కంపెనీ వారు ఇండియాకు పంపడం జరుగుతుందని, వారికి ఆర్థిక పరిస్థితులు బాగా లేక హైదరాబాద్ నుండి ఇంటికి మృతదేహాన్ని తీసుకు వచ్చేందుకు అంబులెన్స్ సౌకర్యం కోసం జడ్పీటీసీ దాసరి ఇందిరా లక్ష్మీ నర్సయ్య ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ మోహన్, జెడ్పీటీసీ స్పందించి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఫోన్లో సమాచారం అందజేశారు. జాగృతి తరవున అంబులెన్స్ సౌకర్యం కల్పించినట్లు గ్రామస్తులు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ కమిషనర్



కలెక్టర్ నారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీ నాగరాజు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నూతన సంవత్సరం సందర్భాన్ని పురస్కరించుకుని నూతన కలెక్టరేటు కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కె.ఆర్. నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నోట్‌బుక్స్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ వి. అరవింద్ బాబు, నిజామాబాద్ ఎ.సి.పి. ఎ. వెంకటేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సి.ఐలు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కె.ఆర్. నాగరాజుకు పలువురు నోట్‌బుక్స్, పుష్పగుచ్చాలు ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటి కమీషనర్ వి. అరవింద్ బాబు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్, సీసీఎస్ ఏసీపీలు ఎ. వెంకటేశ్వర్, ఆర్. ప్రభాకర్ రావు, కె.ఎమ్. కిరణ్ కుమార్, నారాయణ, రమేష్ వారి సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ శ్రీశైలం వారి సిబ్బంది, ఆర్మ్‌డ్ రిజర్వు విభాగం సిబ్బంది, ఎక్సైజ్ సూపరింటెండెంటు మల్లారెడ్డి, ఐగా కోర్ సిబ్బంది , సీసీఆర్‌బి సిబ్బంది, షీ టీం సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది. రవిరాజు - పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,సతీష్ షా - నిజామాబాద్ రోటరీ క్లబ్ యూనియన్ ప్రెసిడెంటు వారి యూనియన్,

తాహెర్ బీన్ హందాన్ - పి.సి.సి వైస్ ప్రెసిడెంటు, టీఎస్‌జీఓ ప్రెసిడెంటు కిషన్, యూనియన్ నాయకులు, ఈగ గంగారెడ్డి - ఆఫీసర్స్ క్లబ్ వారి యూనియన్, దాసరి లక్ష్మీనర్సయ్య - ఎగ్జిబిషన్ సొసైటీ ప్రెసిడెంటు వారి యూనియన్, సీనియర్ సిటిజన్ ఫోరమ్ వారి యూనియన్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్, వినోద్ - జిల్లా బి.సి ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంటు వారి యూనియన్, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ - తోట రాజశేఖర్, కరిపే రవిందర్, అభాపూర్ రవి, యూనియన్, వివిధ విభాగాల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు



సీపీని కలిసిన పలువురు

బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బాజిరెడ్డి జగన్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ 2023 క్యాలెండర్‌ను జిల్లా యువ నాయకులు. ఒలంపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ ఆయన నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఈ శ్రీనివాస్ గౌడ్, నాయకులు జె విజయ్ కుమార్,గులాబ్ సింగ్ గణేష్ నాయక్, వంశీ మధుకర్ రెడ్డి. నిజామాబాద్ జడ్పిటిసి బొల్లింక సుమలత, గోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, నిజామాబాద్ మండల టీఆర్ఎస్ అధ్యక్షులు మీసాల మధుకర్ రావు, నిజామాబాద్ వైస్ ఎంపీపీ అన్నం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్



స్పైసెస్ బోర్డ్ మెంబర్‌గా నియమితులైన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ను హైదరాబాద్‌లో ఆదివారం దివంగత నేత ఆలూరు గంగా రెడ్డి కుమార్తె విజయ భారతి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతల శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

మోటారు పంపుసెట్టు విరాళం



ఎంపీపీని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండల కేంద్రములో గల కట్ట కింద హనుమాన్ దేవాలయానికి తాగు నీటి అవసరం ఉందని భక్తులు కోరగా వెంటనే స్పందించిన ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య 15000 రూపాయల విలువ గల మోటార్ పంపు సెట్టు ఆదివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎంపీపీ కొబ్బరికాయ కొట్టి బోర్ మోటార్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా భక్తులు ఆలయ అవరణలో ఎంపీపీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి,

నాయకపోడు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల రాంచందర్, ఎస్ఎంసి చైర్మెన్ వెల్మ గంగారెడ్డి, వార్డు సభ్యురాలు అనసూయ, మచ్చర్ల అశోక్, బాద్గుణ నర్సారెడ్డి,విఘ్నేశ్వర ఆటో యూనియన్ సభ్యులు, హనుమాన్ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని మారుతి నగర్‌లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో ఆదివారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమునికి బ్రహ్మకుమరీల నిజామబాదశాఖ బాధ్యురాలు సునీత దీది ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నూతన సంవత్సరం సందర్భంగా మనలోని పాత అలవాట్లను మార్చుకొని, కొత్త వాటిని నేర్చుకొని చదువుపై శ్రద్ధ చూపించాలని అన్నారు. దివ్యాంగులకు సామర్థ్యాలు ఉంటాయని, వాటిని వెలికి తీసి వారి జీవితంలో చాలా ఎదగడానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో స్నేహ సోసైటీలో ఉండే అనాథ దివ్యాంగులకు కేక్ కట్ చేసి వారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనాథ దివ్యాంగుల్లో ఆత్మన్యూనత భావన తొలగించడానికి కొన్ని సంవత్సరాలుగా నుతన సంవత్సరం రోజు పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమములో స్నేహ సొసైటీ కార్యదర్శి యస్. సిద్దయ్య ప్రిన్సిపా యస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అంధుల పాఠశాల పిన్సిపాల్ అనంతస్వామ ప్రాజెక్టు మేనేజర్ మెహిట్ అహ్మద్, అంధుల పాఠశాల సిబ్బంది, మందు వికలాంగుల పాఠశాల సిబ్బంది, అంధ విద్యార్థులు, మానసిక వికలాంగుల విద్యార్థు పాల్గన్నారు. దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రములను నిర్వహించారు. అంతకు ముందు స్నేహ సొసైటి కార్యదర్శి యస్. సిద్దయ్య, ప్రిన్సిపాల్ - యస్‌జీటి వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, దివ్యాంగ విద్యార్థులు కలెక్టర్ నారాయణరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి నోట్‌బుక్కులను, మిఠాయిలను అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియచేశారు. నగర మేయర్ దండు నీతు కిరణ్‌ను ఆమె గృహంలో కలసి పుష్ప గుచ్ఛాన్ని మిఠాయిలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న స్నేహసొసైటీవారు



మేయర్‌ను కలిసిన సిద్ధయ్య, తదితరులు

పోలీస్ అభ్యర్థుల లాంగ్ జంప్ మీద కరుణించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోలీస్ రిక్రూట్మెంట్ దేహదారుఢ్య పరీక్షల్లో అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, 2018 నోటిఫికేషన్ మాదిరిగా రన్నింగ్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ లో అవకాశం కల్పించాలని టీజీవీపీ డివిజన్ ఇంచార్జ్ అంజి అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 70శాతానికి పైగా అభ్యర్థులు లాంగ్ జంప్ లో అర్హత కోల్పోవటం పైగా లాంగ్ జంప్‌కు ఎలాంటి మెరిట్ మార్కులు లేవని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా పోలీస్ నియామకాలకు లాంగ్ జంప్ 4మీటర్లు లేదని తెలిపారు. కానీ తెలంగాణ ప్రభుత్వం లాంగ్ జంప్, 1600 మీటర్ల రన్నింగ్ పెట్టడంవల్ల అభ్యరులు ప్రణలమీదికి తెచ్చుకున్నారని అన్నారు. వారంలో ముగ్గురు అభ్యర్థులు చనిపోయారని, కాగా ఇంత జరిగిన తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చలనం లేకుండా ఉండటం సిగ్గుచేటని తెలిపారు. వెంటనే పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని, 1600మీటర్ల రన్నింగ్ చేసిన అభ్యరులకి మెయిన్స్ రాసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు సమావేశం లో డివిజన్ నాయకులు వికష్, రుచిత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీజీవీపీ డివిజన్ ఇన్‌చారిజ అంజి

మంత్రికి పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మెండోరా

రోడ్లు , భవన, గృహ నిర్మాణ , శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రశాంత్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మెండోర ఉప సర్పంచ్ మచ్చర్ల రాజరెడ్డి , వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లపల్లి అరుణ నవీన్ గౌడ్ ఆదివారం మంత్రి ప్రశాంత్ రెడ్డిని కలిసి శాలువాలతో సన్మానించారు. పుష్ప గుచ్ఛం అందించి వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపసర్పంచ్, ఏఎంసీ చైర్మన్

బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధితులను పరామర్శిస్తున్న ముత్యాల సునీల్‌కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన పోలీస్ రాజశేఖర్ కుటుంబ సభ్యులను ఆదివారం ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. రాజశేఖర్ ఢిల్లీలో సివిల్స్‌కి ప్రిపేర్ అవుతూ మానసిక బాధతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ మృతుడు రాజశేఖర్ తండ్రి పోలీసు రాములును ఓదార్చి, సంతాపాన్ని తెలిపారు. రాజశేఖర్ మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన బాలాగౌడ్ ను పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలాగౌడ్ గాయపడ్డారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సునీల్ యువసేన సేన సభ్యులు పాలపు నరసయ్య, నల్ల గణేష్ గుప్తా, సింగిరెడ్డి శేఖర్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

3న బోధనోపకరణాల ప్రదర్శన

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని బాబాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈనెల మూడున మండల స్థాయి బోధనోపకరణాల (ఎఫ్ఎల్ఎన్)ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ స్వామి తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ సబ్జెక్టు సంబంధించి (టిఎల్ఎం)తో హాజరు కావాలని పేర్కొన్నారు.

తబితా ఆశ్రమమంలో నూతన సంవత్సర వేడుకలు


కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం : రామగుండం తబితా ఆశ్రమంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను ఆశ్రమ పిల్లల మధ్య నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిధులుగా పాలకుర్తి జడ్పీటీసీ కందుల సంధ్యరాణి పాల్గొని పిల్లలతో కేక్ కట్ చేసి పంచారు. చలికాలం సందర్భంగా మొక్స్ ఫౌండర్ అరెల్లి కుమారస్వామిస్వాతి దంపతుల సహకారంతో పిల్లలందరికి బ్లాంకెట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మద్దెల దినేష్ అద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రేణికుంట్ల నరేంద్ర గడప శ్రీకాంత్, బూడిద హర్ష, గౌస్, సంతు, ఆసీస్, ప్రశాంత్‌తో పాటు వీరేంద్ర నాయక్, విమల తదితరులున్నారు.

బస్టాండ్, అంబేద్కర్ కూడలి ప్రాంతంలో వైన్స్ షాప్

జూలపల్లిలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు..

వైన్‌షాప్ తరలింపులో అధికారుల జాప్యం

నవతెలంగాణ - జూలపల్లి

జూలపల్లి మండల కేంద్రంలోని వైన్ షాప్ బస్టాండ్ కూడలిలో ఉండడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి 100 మీటర్ల దూరంలో వైన్ షాప్ నిర్వహణ ఉండాలని నిబంధన ఉన్నా గాలికి వదిలేసిన వైన్ షాప్ యజమానులు, అధికారుల నిర్లక్ష్యం మూలంగా నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ కూడలి ప్రాంతంలోనే నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం నడిబొడ్డున ఉన్న మద్యం దుకాణంతో మద్యం తాగిన వ్యక్తులు ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇటీవల బస్టాండ్ ప్రాంతంలో మందు తాగి గొడవ పెట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. అలాగే వైన్ షాపు వెనుకాల పురాతన హనుమాన్ దేవాలయం ఉంది. పర్మిట్ రూమ్‌లో తాగిన గ్లాసులు, మద్యం సీసాలు పడేస్తున్న ప్రాంతం దేవాలయ ప్రాంగణం దగ్గరలో ఉన్నవి. మద్యం షాపు బారును తలపించే విధంగా నడిపిస్తున్నారు. ఈ మద్యం షాపుల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పలు ఘర్షణలకు కారణమవుతున్నది. వైన్ షాపులకు అనుబంధంగా ఏర్పాటు చేసిన పర్మిట్ రూములను సైతం ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. పర్మిట్ రూములు పెద్దపెద్ద బార్లు రెస్టారెంట్లను తలపిస్తున్నాయి. వైన్స్ దుకాణాల వద్ద మందుబాబుల ఆగడాలు శృతి మించిపోతున్నాయి. మద్యం దుకాణాలు బెల్ట్ షాపుల కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు పలుమార్లు ఎక్సైజ్ శాఖ వారికి ఫిర్యాదులు కూడా చేశారు. అటు ప్రయాణికులకు ఇటు మండల ప్రజలకు ఇబ్బందిగా ఉన్న మద్యం షాపును ఇక్కడినుంచి తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి బస్టాండ్ ప్రాంతంలో ఉన్న వైన్స్ షాపును జనావాసాలకు దూరంగా తరలించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.





కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అల్ఫోర్స్ 'నరేందర్ రెడ్డి'


శుభాకాంక్షలు తెలుపుతున్న నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్ : జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్‌కు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023లో ప్రతి ఒక్కరూ సమాజంలో కొత్త ఆలోచనలతో మెదలాలని, అభివద్ధికి సహకరించాలని కోరారు. నేడు మన జిల్లా ఇతర జిల్లాలకు ధీటుగా, అభివద్ధిలో ముందంజలో ఉందంటే ప్రతి ఒక్కరి సహకారమే కారణమన్నారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విద్యరంగ అభివద్ధికి ఎంతో కషి చేస్తున్నారని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ముందజలో ఉండటం గొప్ప విషయమని అన్నారు. డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తూ వన్నె తెస్తున్న కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

బాధిత గీత కార్మికులకు ఆర్థిక సాయం


కృతజ్ఞతలు తెలుపుతున్న గౌడ సంఘ నాయకులు

నవతెలంగాణ-జమ్మికుంట : ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి మరణించిన, గాయపడిన గీత కార్మికులకు తాటి కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం ద్వారా తాటి కార్పొరేషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఆర్థిక సహాయాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, అబ్కారీ శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంజూరయిన చెక్కులు సంబంధిత జిల్లా డీబీసీడీవోలకు చేరుకుంటాయని తెలిపారు. గీత కార్మిక సంఘాల నాయకులు, గౌడ మహిళా సంఘ నేతలు, గౌడ ఉద్యోగ సంఘ నేతలు, గీత కార్మికులు సమన్వయంతో గీత కార్మికుల కుటుంబాలకు, గీత కార్మికులకు చెక్కులు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్, రాష్ట్ర కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి గణపతి రాజ్ గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మైనార్టీ నాయకుడు


కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దొమ్మాటి నర్సయ్య

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మైనార్టీ నాయకుడు యండి దస్తగిరి కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయనకు పార్టీ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు 2023 సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాలలో కొత్త కమిటీలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, నాయకులు కొత్తపల్లి దేవయ్య, కరికె శ్రీనివాస్, గుండాటి రామ్‌రెడ్డి, గంట బుచ్చాగౌడ్, చిన్ని బాబు, మామిండ్ల కిషన్, చెట్పల్లి బాలయ్య పాల్గొన్నారు.

భీమ్ కోరేగాం విజయోత్సవ వేడుకలు


కేక్ కట్ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ - గోదావరిఖని

గోదావరిఖనిలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భీమ్ కోరేగం విజయోత్సవలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని టి జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ వేడుకలను చేపట్టారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకురి మధు, జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మైస రాజేష్, బహుజన నాయకులు పెద్దంపేట శంకర్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బీమ్ కోరేగం విజయాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పోగుల రంగయ్య, శనిగరపు రామస్వామి, దుబాసి బొందయ్యా, బొట్ల స్వామి, యాసర్ల చిరంజీవి, అశోక్, పాలుగంటి కనుకయ్య, రాయనర్సు, శంకర్ తదితరులున్నారు.అదేవిధంగా పలువురు దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సింగరేణి లైసెన్ ఆఫీసర్ మాస రాజయ్య, సింగరేణి ఎస్‌సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వైజర్ పులి మోహన్, తెలంగాణ దళిత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదాసి రామమూర్తి, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం నగేష్, రైతు సంఘం నాయకులు మల్లయ్య, ఎన్టిపిసి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కాసర్ల వెంకటస్వామి, అంజయ్య, సామాజిక సేవకుడు దేవీ లక్ష్మీరామస్వామి, నరసయ్య,తుంగ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ అందజేత


వాటర్ రిఫ్రిజిరేటర్ అందజేస్తున్న శ్రీనివాసరావు

నవతెలంగాణ-తిమ్మాపూర్ : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా నుస్తులాపూర్ గ్రామంలోని దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు తాగునీటి సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను అభినందించి, శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి యువసేన సభ్యులు నిస్సార్, రాజు యాదవ్, అజయ్, సాగర్ రావు, గుంటి మధుకర్, అనిల్ పాల్గొన్నారు.

వేములవాడ టౌన్ సెస్ డైరెక్టర్‌కు సన్మానం


సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ - వేములవాడ

వేములవాడ టౌన్-2(అర్బన్ మండలం) సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావును ఆదివారం అర్బన్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరిచరణ్‌రావును శాలువలతో, గజమాలలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ బూర వజ్రమ్మబాబు, జడ్పీటీసీ మ్యాకల రవి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఊరడి రాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊరడి ప్రవీణ్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో శ్రీ అయ్యప్పస్వామి శోభాయాత్ర


శోభాయాత్ర నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి పల్లకిసేవ శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహరహర పుత్ర సమేత గణపతి హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కండేయ మందిరం నుండి అయ్యప్ప స్వామిని అయ్యప్ప స్వామి భక్తులు పల్లకిలో అయ్యప్ప నామస్మరణతో గ్రామ ప్రధాన వీధుల గుండా అయ్యప్ప స్వామి ఆలయం వరకు కన్నుల పండుగగా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆరాధ అన్న ఉత్సవం, చక్రస్నానం, అయ్యప్ప స్వామికి అష్టాభిషేకం కలశపూజ, గంట గణపతి సుబ్రహ్మణ్య స్వామికి అయ్యప్ప స్వామికి పంచసూక్తలతో అభిషేకం నైవేద్యం కార్యక్రమాలను అయ్యప్ప గురుస్వాములు శ్రీనివాస్‌రాజు గురుస్వామి ఆలయ ప్రధాన అర్చకులు గుండెయ్య శర్మ, శ్రీకాంత్ శర్మ, గౌతమ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు ముస్తాబాద్ ఎంపిపి జనగామ శరత్‌రావుభాగ్యశ్రీ ఆధ్వర్యంలో అన్నదానం చేయగా సుమారు 1500 మంది భక్తులకు అన్నదానంలో పాల్గొన్నారు. రాత్రి శ్రీహర హర పుత్ర అయ్యప్ప స్వామికి ఘనంగా పడిపూజ కార్యక్రమం జరిగింది. అనంతరం ఎన్నారై సత్యంపద్మ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తులకు భక్త జనానికి రాత్రి అల్పాహారం ఏర్పాటు చేశారు. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, 100 మంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

నేడు వెలిచాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం


వెలిచాలలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం

నవతెలంగాణ-రామడుగు : మండలంలోని వెలిచాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి రామన్నారాయణ చిన్నజీయర్ స్వామి మంగళ శాసనములతో లక్ష్మీ నరసింహస్వామి ఆల యంలో సోమవారం ఉదయం ఐదు గంటలకు ఉత్తర ద్వార దర్శనం, ఉదయం 11గంటలకు నిత్యకళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్, సర్పంచ్ వీర్ల సరోజనా ప్రభాకర్ రావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

నూతన సంవత్సర వేడుకలు


రవీందర్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - బోయినిపల్లి : బోయినిపల్లి మండలంలోని కోదురుపాక గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినిపల్లి రవీందర్‌రావు మండలంలోని ప్రజలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేణుగోపాల్, జెడ్పిటిసి ఉమ కొండయ్య, వైస్ ఎంపీపీ నాగయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొనుకటి లచ్చిరెడ్డి, సర్పంచులు నందయ్య, రమేష్, గోపాల్‌రెడ్డి, నాయకులు సంపత్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పిట్ల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన నూతన కార్యవర్గం

నవతెలంగాణ- ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలోని పిట్ల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిట్ల ముదిరాజ్ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులను, నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్ల వెంకటస్వామి ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా పిట్ల మధు ముదిరాజ్, కోశాధికారిగా ఆంజనేయులు, గౌరవ సలహాదారుగా పిట్ల బాబు, సుదర్శన్, శ్రీశైలం, రాములు ఎన్నికయ్యారు. దాదాపు 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

రచ్చపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గుండ రాజయ్య


ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

నవతెలంగాణ - ధర్మారం

మండలంలోని రచ్చపల్లి పద్మశాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుండ రాజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడుగా మోర సుధాకర్, ఉపాధ్యక్షుడిగా ఎనగందుల అంజయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు లింగయ్య, కోశాధికారిగా మెరుగు సాగర్, సహాయ కార్యదర్శిగా మెరుగు వెంకటేశం, ప్రచార కార్యదర్శిగా మెరుగు రాయమల్లు, కమిటీ సభ్యులుగా పదిమందిని ఎన్నుకున్నారు సమావేశంలో మోర రాములు, ఎనగందుల పోచయ్య, భైరి చంద్రయ్య, భైరి మహేష్, మోర కొమురయ్య, గుండ రవి, గుండ రవీందర్, మెరుగు శంకరయ్య, మెరుగు లక్మయ్య, మెరుగు గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు


01-వేములవాడ రూరల్-02 : పిర్యాదు అందిస్తున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ - వేములవాడ రూరల్

బీజేపీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు, సెస్ అభ్యర్థి జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం వేములవాడ పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రాజన్న సాక్షిగా గుండె మీద చేయి వేసుకొని చెప్పండి, సెస్ ఎన్నికల కౌంటింగ్‌లో రిగ్గింగ్ జరగలేదా అంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. తెలంగాణ, వేములవాడ ప్రజలు గమనిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలు తాగి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్ ప్రజాధనం దుర్వినియోగం చేయడంతో పాటు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని ఆరోపించారు. తడి బట్టలతో రాజన్న ధర్మ గుండంలో స్నానం ఆచరించి రికార్డింగ్, రిగ్గింగ్ జరగలేదని చెప్పే దమ్ము మీకుందా అంటూ సవాల్ విసిరారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే సవాల్‌ను స్వీకరించి సోమవారం రాజన్న ఆలయం వద్దకు రావాలని డిమాండ్ చేశారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న మిర్యాల రాజిరెడ్డి

నవతెలంగాణ-గోదావరిఖని : గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో జీఎం కమిటీ సభ్యులు వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన ఆదివారం 2023 నూతన సంవత్సర వేడుకులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ మిరియాల రాజిరెడ్డి హాజరై కేక్ కట్ చేసి పంచి సింగరేణి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కనకం శ్యాంసన్, పుట్ట రమేష్, మండల రమేష్, శేషగిరి, నారాయణ, మల్లేష్, క్రిష్ణమూర్తి, రామస్వామి, వెంకటేశం, మల్లేష్, చెల్పూరి సతీష్, మాసాడి సాయి కుమార్, సత్యనారాయణ, అంజయ్య, పోచన్న తదితరులున్నారు.

కలెక్టర్, కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోస్ నాయకులు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ కలెక్టర్ నారాయణ రెడ్డిని, కమిషనర్ ఆఫ్ పోలీస్ కె ఆర్. నాగరాజుని ఎంప్లాయిస్ జేఏసీ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జేఏసీ చైర్మన్ అలుక కిషన్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంఘం అమృత్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి 4

సోమవారం 02 జనవరి 2023

ఆర్టీసీ చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్సీ వీజీ గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హైదరాబాద్‌లోని రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ ను ఆయన స్వగృహంలో ఆదివారం ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



పుట్టగొడుగుల్లా నీటి శుద్ధి ప్లాంట్లు



- నిబంధనలకు నీళ్లు
- పట్టించుకోని అధికారులు
- రోగాలబారిన ప్రజలు

నవతెలంగాణ-ఆర్మూర్

శుద్ధి లేని నీరు తాగడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అనుమతులు లేకుండా కొనసాగుతున్న నీటి ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలు తుంగలో తొక్కుతున్నారు. దీంతో నీటిశుద్ధిప్లాంట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.

నీటితో వ్యాపారం...

ప్రజల తాగునీటి అవసరాలను ఆసరా చేసుకొని పట్టణంలోని సుమారు 50కి పైగా అనుమతులు లేని వాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేసి నీటి వ్యాపారం చేస్తున్నారు. ఎక్కువ పెట్టుబడి నుంచి తప్పించుకోవడానికి నిర్వాహకులు తక్కువ ధరకు నీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. నాసిరకం యంత్రాలు ఏర్పాటు చేసి ఒకసారి మామూలుగా రసాయనాల మిశ్రమం చేసి డబ్బాల్లో నింపుతూ జనాలకు సరఫరా చేస్తున్నారు. మరికొందరు తమ పబ్బం గడుపుకోవడానికి ఇలాంటి ప్లాంట్లు లేకున్నా ఏదో ఒక కంపెనీ పేరు మీద నీటి డబ్బాలపై స్టిక్కర్లను అతికించి 20 లీటర్ల నీటిని 15రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. అదే నీటిని 15 నుంచి 20 వరకు విక్రయిస్తున్నారు. .వాస్తవానికి నీటి శుద్ధి ప్లాంటు ఉంటేనే నీటి తయారీకి గాని కంపెనీ చలామణి అవ్వడానికి గాని అనుమతి ఉంటుంది. అలాంటివేమీ లేకుండా వ్యాపారం చేస్తున్నారు. మోతాదుకు మించి రసాయనాలు కలుపుతుండడంతో ప్రజలకు మూత్రపిండ సంబంధిత వ్యాధులు, కీళ్ల నొప్పులు వస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు.

నిబంధనల ప్రకారం...

బ్యూరో ఆఫ్ స్టాండర్డ్ ఇండియా నిబంధనల ప్రకారం ప్రతి ఆరు నెలకొకసారి వాటర్ ప్లాంట్ యంత్రం పనితీరును అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది .ప్రతినిత్యం నీటి శాంపిల్లు సేకరించి అందులో లవణాల మోతాదు, ఫ్లోరైడ్ తదితర వాటిపై పరిశించాల్సి ఉంటుంది. అనుమతులు లేని ప్లాంట్లపై తనిఖీలు గాని చర్యలు తీసుకుంటున్న దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదు.

పట్టణంలో...

పట్టణంతోపాటు పెర్కిట్ మామిడిపల్లిలో 30 పైన వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. 2017లో నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లకు నోటీసులు ఇచ్చిన స్పందించక పోవడంతో ఆర్డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో 16 వాటర్ ప్లాంట్లను సీజ్ చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు మరికొన్నిటిపై అధికారులు ఉదాసీనత వైఖరి ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నాయకుల అండ ఉన్న వాటి జోలికి వెళ్తలేరని విమర్శలున్నాయి. ఇప్పటికైనా పట్టణంతో పాటు పెర్కిట్, మామిడిపల్లిలో ఉన్న వాటర్ ప్లాంట్లపై సంబంధిత అధికారులు నిఘా పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చర్యలు తీసుకుంటాం...

నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్ పైన చర్యలు తీసుకుంటాం. తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటర్ ప్లాంట్లను సీజ్ చేస్తాం.

శ్రీనివాసులు, ఆర్డిఓ, ఆర్మూర్

సొసైటీ వైస్ చైర్మన్, ఇంచార్జి ఉపసర్పంచ్‌కు సన్మానం



సొసైటీ వైస్ చైర్మన్, ఉపసర్పంచ్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అమీర్‌నగర్ గ్రామంలో సొసైటీ వైస్ చైర్మన్ ఆకుల రాజన్న, అమీర్ నగర్ ఇంచార్జి ఉపసర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన జ్యోతి ప్రసాద్ పటేల్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. కోనసముందర్ సొసైటీ వైస్ చైర్మన్‌గా ఇటీవల ఆకుల రాజన్న పటేల్ బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ ఇంచార్జ్ ఉప సర్పంచ్ (చెక్ పవర్)గా జ్యోతి ప్రసాద్ పటేల్ బాధ్యతలు స్వీకరించారు. తమ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పదవి బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక పటేల్ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుప్పల గంగాధర్, పటేల్ యూత్ సభ్యులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రామోజీ ఫిలింసిటీని సందర్శించిన నలంద పాఠశాల విద్యార్థులు



ఫిలింసిటీలో విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని: మామిడిపల్లి లో గల నలంద హైస్కూల్ విద్యార్థులు విహారయాత్రలో భాగంగా ఆదివారం హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీని సందర్శించారు. సినిమాకు సంబంధించిన సైట్ సీన్స్, లొకేషన్, బాహుబలి సెట్, తదితక లొకేషన్లు చూశారు. ఆటలతో పిల్లలు చాలా సంతోషంగా గడిపారు. విహారయాత్రలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో సమస్యలపై 3న ధర్నా

- ఎస్ఎఫ్ఐ నాయకుల పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

గురుకుల సంక్షేమ హాస్టల్లో సమస్యల పరిష్కారం కోసం జనవరి 3న ఆర్సిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాద్ నగరంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ నగర కమిటీ సమావేశం నగర కార్యాలయంలో విశాల్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ళ, గురుకుల, కేజీబీవీ లలో చదివే విద్యార్థులపై సవతి ప్రేమ చూపడం తగదన్నారు. సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ కట్ చేసిందన్నారు. చికెన్ వారానికి రెండుసార్లు పెట్టేదిఒక్కసారి గాను పౌష్టి ఆహారం లభించే గుడ్లను రెండుకు తగ్గించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిన ఇప్పటివరకు అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. వెంటనే సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా3000 రూపాయలు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. గురుకుల, కేజీబీవీలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. గురుకుల, హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని డీసీఓ, ఆర్సీఓ, కార్యాల యాల ముందు జరిగే ధర్నాను విజయ వంతం చేసి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. సమావేశంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు విశాల్, మహేష్, నగర ఉపాధ్యక్షులు దీపిక, గణేష్, వేణు, మారుతి, నాయకులు సందీప్, మనిచందన్‌నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు విఘ్నేష్

చేపల వేటకు వెళ్లి.. చెరువులో గల్లంతైన యువకుడు



ఒడ్డుపై గల్లంతైన వ్యక్తి చెప్పులు, వల

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కుర్దుల్‌పేట్ గ్రామ పరిధిలోని లక్ష్మీ చెరువులో చేపల వేటకు వెళ్లిన యువకుడు చెరువులో గల్లంతయ్యాడు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన సంతోష్ (40) ఆదివారం చేపల వేటకు లక్ష్మీ చెరువుకు వెళ్లాడు. కాగా ఈతరాకపోవడంతో చెరువులో గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న సిరికొండ ఎస్ఐ నర్సింలు సిబ్బందితో గాలించినా లభ్యం కాలేదు. గల్లంతైన స్థలంలో సంతోష్‌కు సంబంధించిన బట్టలు, చెప్పులు, చేపలు పట్టే వల గట్టుపై ఉండడం వల్ల సంతోష్ చెరువులో గల్లంతైనట్టు తెలుస్తోంది. కాగా సంతోష్‌కు భార్య ఉంది.

ఇష్టానుసారంగా తవ్వకాలు..

మొరం అవసరం దృష్ట్యా నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టారీతిన చెరువులో మొరం తవ్వకాలు చేపట్టారు. దీంతో చెరువులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. చేపల కోసం వెళ్లిన యువకుడు ఆ గుంతలు ఏర్పడకపోవడంతోనే గల్లంతైనట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఆర్టీసీ చైర్మన్‌ను కలిసిన సొసైటీ చైర్మన్లు



బాజిరెడ్డికి పూలబొకేను అందజేస్తున్న సొసైటీ చైర్మన్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్‌లోని డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల్లోని సహకార సొసైటీ చైర్మన్లు నూతన సంవత్సర సందర్భంగా ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, ధర్పల్లి జడ్పిటిసి, ఒలంపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్మోహన్ లను ఆదివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఖిల్లా డిచ్పల్లి సహకార సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, ఇందల్‌వాయి సొసైటి చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, బోర్గు సోసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆదర్శం అంగన్వాడీ కేంద్రాలు



వడ్డేపల్లిలో...

- అంకితభావంతో అంగన్‌వాడీ టీచర్ల విధులు
- పోషణ వనంలో కూరగాయల పెంపకం

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేస్తున్నారు.

మండలంలోని వడ్డేపల్లి, కుర్నాపల్లి అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇందులో బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు నిత్యం అంగన్వాడీ ఉపాధ్యాయులు మెనూ ప్రకారం భోజనం పెడుతూ పోషకాహారాన్ని అందిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రంలో పోషణవనం ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కాగా అందుకు గాను ఉపాధ్యాయులు ఆ అంగన్‌వాడీ కేంద్రంలో ఆకుకూరలు, కూరగాయలు సాగు చేస్తూ సేంద్రియ ఎరువులతో పంటలను పండిస్తున్నారు. మొక్కల మధ్యన పెరిగిన పిచ్చి గడ్డిని సైతం తొలగిస్తూ ఎప్పటికప్పుడు మొక్కలను కాపాడుకునేందుకు నీటిని పడుతున్నారు. అలాగే చిన్నారి బాలబాలికలకు పూర్వ ప్రాథమిక స్థాయి విద్య బోధన చేపడుతున్నారు. పిల్లలను ఆటపాటలతో మైమరిపిస్తున్నారు. గతంలో నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసిన లతా వడ్డేపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి రకరకాల పూల మొక్కలతో పాటు ఆకుకూరలు, కూరగాయాల పెంపికం చూసి హర్షం వ్యక్తం చేశారు. ఈ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి బోధన్ ఆధ్వర్యంలో వడ్డేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వనాన్ని ఏర్పాటు చేశారు. అలాగే కుర్నాపల్లి అంగన్వాడీ కేంద్రంలోని ఉపాధ్యాయురాలు కల్పన సైతం మొక్కలను కాపాడేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇటు ప్రభుత్వం నిర్వహించే సర్వేల్లో పాల్గొంటూ.. అటు విధులు నిర్వరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



కుర్నాపల్లిలో కూరగాయలు సాగుచేస్తున్న అంగన్‌వాడీ టీచర్

ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తున్నాం

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సిఅండ్ ఎండి శ్రీధర్ సూచనలు, సలహాలతోనే మెరుగైన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తున్నామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అన్నారు.ఆదివారం సింగరేణి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు, అధికారులకు, వారి కుటుంబ సభ్యులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాంపూర్ ఏరియా లోని అన్ని గనులలో మెరుగైన ఉత్పత్తి 100 శాతం సాధించామని, డిసెంబర్ నెలలో ఆర్కే6 గని నిర్దేశించిన లక్ష్యానికి 131 శాతం సాధించి ముందంజలో ఉందని పేర్కొన్నారు. భూగర్భ గనుల కంటే ఉపరితల గనుల్లో ఉత్పత్తి ఎక్కువ సాధించవచ్చని, రానున్న రోజులలో ఎక్కువగా ఉపరితల గనులు ప్రారంభించుకొని సింగరేణి నష్టాలను పూర్తిగా తొలగించుకోవచ్చని తెలిపారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌తో దేశవ్యాప్తంగా వెలుగులు విరజమ్ముతుందని, అలాగే సోలార్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సింగరేణి ఇంకా 100 నుండి 150 సంవత్సరాల భవిష్యత్తు కలిగి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం త్యాగరాజు, డీజీఎంలు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్, సీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నోటు బుక్కులు, పెన్నులు అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్/భీంగల్

బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్ లో కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రాలకు నోటుపుస్తకాలు మరియు పెన్నులు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీసు కమిషనరేట్‌లో పోలీసు కమిషనర్ నాగరాజుని కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13న నిర్వహించే సావిత్రి బాయి పూలే అవార్డ్ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, అసోసియేటడ్ అధ్యక్షులు మోహన్, మహిళా అధ్యక్షురాలు ఎస్ విజయలక్ష్మి డిచ్‌పల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర నాయకులు అంబటి నర్సయ్య, రమణస్వామి, చంద్రయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీపీని కలిసిన నిజామాబాద్ సబ్‌డివిజన్ పోలీసులు

నిజామాబాద్ సబ్ డివిజన్ పోలీసు ఆధ్వర్యంలో ప్రజలకు కమిషనర్ కు శుభాకాంక్షలు

నిజామాబాద్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కేఆర్ నాగరాజుకు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అరే వెంకటేశ్వర్ ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ విజయ్ బాబు, నిజామాబాద్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి నిజామాబాద్ సౌత్ రూరల్ ఇన్స్పెక్టర్ జగడం నరేష్, రెండవ పోలీస్ స్టేషన్ ఎస్సై పూర్ణేశ్వర్ మూడవ పోలీస్ ,స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ నాలుగవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సందీప్ కుమార్ ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయినాథ్ ఆరవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయికుమార్ నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లింబాద్రి మోపాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సురేష్ లతోపాటు అన్ని పోలీస్ స్టేషన్లో ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిజామాబాద్ జిల్లా ప్రజలు ఎప్పటికప్పుడు సహకరిస్తున్నందున ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



సీపీని కలిసిన భీంగల్ సీఐ, ఎస్ఐ

సీపీని కలిసిన డివిజన్ పోలీసులు

ఆర్మూర్ :అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్లోని ఎస్ఐలు జిల్లా కేంద్రంలో సీపీ నాగరాజును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో తీవ్రంగా కృషి చేస్తామని ఏసీపీ అన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ గోవర్ధన్ రెడ్డి, డివిజన్లోని వివిధ మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

సీపీకి శుభాకాంక్షలు తెలిపిన సీఐ, ఎస్ఐ

భీంగల్:2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భీంగల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజు భరత్ రెడ్డి సీపీ నాగరాజును తెలిపారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో సీపీని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

- ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న

నవతెలంగాణ-జన్నారం

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, జిఓ 317 అమలు కారణంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన పత్రిక విలేకరులతో వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా బదిలీలు లేకపోవడంతో ఒకే పాఠశాలలో 8 నుంచి 11 సంవత్సరాలుగా పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల రేషనలైజేషన్ లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడం విద్యార్థులు లేనిచోట ఉపాధ్యాయులు ఉండటంతో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుందని వెంటనే రేషనలైజేషన్,పదోన్నతుల, బదిలీల ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 13 జిల్లాల స్పౌజ్ టీచర్లకు తగు న్యాయం చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నోట్ బుక్స్ కూడా ఉచితంగా అందించాలన్నారు, ప్రాథమిక స్థాయిలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పకడ్బందీగా అమలగుటకు, పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామటెంకి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రాజన్న, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ముంజం మల్లేష్, మండల అధ్యక్షులు తుంగూరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.